WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
శుక్రవారం 06 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## సారూ.. మా భూమి పట్టా మా పేరు పై
# చేయించండి సారు




**భూమిని అక్రమార్కులకు కట్టబెట్టిన గతంలో విధులు నిర్వహించిన తహసిల్దార్**

**ఆరోపిస్తున్న భూ బాధితులు**

**పర్వతగిరి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన తాతల తరం నుండి వారసత్వంగా వస్తున్న భూమి గత 25 సంవత్సరాల క్రితం ఒక ఎకరం 25 గుంటల భూమి ఎర్రం మల్లయ్య తండ్రి కొమరయ్య పేరు మీద ఉండేది ఇట్టి భూమిపై గత కొన్ని సంవత్సరాల క్రితమే ప్రభుత్వం అందించే క్రాప్ లోను తీసుకోవడం కూడా జరిగింది. దీనికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులు అన్ని బ్యాంకు లోనే ఉన్నాయని, అట్టి భూమి యొక్క విలువ 90 లక్షల పై ఉండడంతో నేను బ్రతికుండగానే నేను చనిపోయానని డెత్ సర్టిఫికెట్ ను వడ్లకొండ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో సాక్షి సంతకాలు - మిగతా 12లో

## గురువును మించిన దైవం లేరు
### ఎంపీ డా. కడియం కావ్య...



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 0 5, ప్రజా జ్యోతి.**

తల్లిదండ్రులు జన్మనిస్తే, భవిష్యత్తును ఇచ్చేది గురు వేనని, పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్న గురువులందరికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఉపాధ్యాయ - మిగతా 3లో

## కోళ్ల ఫారం ఉంటే మేము బ్రతకలేం

మేము బ్రతకాలంటే కోళ్ల ఫారం తొలగించాలి..

మీ కాళ్లు మొక్కుతాం.. మీకు దండం పెడతాను సార్ ...

అధికారుల కాళ్లు మొక్కిన రైతులు, మహిళలు...

గోడు వెల్లబోసుకు మూడు గ్రామాల ప్రజలు..



-12లో

## మున్సిపాలిటీ వద్దే వద్దు..,
# గ్రామ పంచాయితీలే ముద్దు



-12లో

ప్రజా ప్రతినిధుల స్వలాభం కోసం, ప్రజలపై భారం మోపుతారా..

ఐదు గ్రామాల ప్రజల ఏకగ్రీవ తీర్మానాలు..

# ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన మగ్దూం ను ఉరితీయాలి

## - జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) : గిరిజన ఆదివాసీ మహిళా మోస్రం నీలా భాయి పై అత్యాచారం మరియు హత్యాచారం జరిపిన మగ్దూం ను కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని వరంగల్ చౌరస్తా లో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ మహిళా మోస్రం నీలా భాయి పై అత్యాచారం మరియు హత్య యత్నం చేసిన జైనూరుకు చెందిన మాగ్దూం పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచారం కేసులు నమోదు చేసి వెంటనే ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు రక్షణ కరువు అయిందని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర




కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు బైరి శ్యామ్, కూచన క్రాంతి కుమార్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు గోవింద్ సింగ్ మరియు డివిజన్ అధ్యక్షులు, జిల్లా బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయండి

**ఈనెల 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలి**

**17 న గ్రామ గ్రామాన ఎర్ర జెండాలు ఎగురవేయాలి**

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్**

**జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**

బచ్చన్నపేట సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులు కామ్రేడ్ బెల్లంకొండ రామచంద్రయ్య, మట్టి నర్సయ్య,సాయుధ పోరాట స్థూపాల వద్ద వారి కుటుంబ సభ్యులను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి అబ్బాస్ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డిలు ఘనంగా సన్మానించారు.వారి స్తూపాలకు ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండి అబ్బాస్ మాట్లాడుతూ. అమరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అలాగే భూమికోసం ముక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం రాచరికాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములు 10 లక్షలు ఎకరాల భూములను గుంజి కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు అంతేకాకుండా ఆ పోరాటంలో 4000 మంది అమరులైనారని వారి ఆశయాలను సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు. జనగామ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి



మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ సాయుధ పోరాట రచ్చోత్సవ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ ఆరవ తేదీ నుండి సెప్టెంబర్ 17వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ పోరాట పక్షోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అలాగే అన్ని గ్రామాలలో ఎర్రజెండాలు ఆవిష్కరణలు చేయాలని అమరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించాలని సెప్టెంబర్ 10వ తేదీన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు, సుంచు విజయేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బండకింది బాలనారాయణ, మిన్నలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్, ఎడబోయిన రవీందర్ రెడ్డి, బైరగోని బలరాములు, తాడూరి వెంకటమ్మ, తమ్మడపల్లి గ్రామ నాయకులు జేరిపోతుల రవీందర్, కుడుదుల సిద్దయ్య, గోలకొండ రాజయ్య, అముర బిక్షపతి, అబ్బసాని మల్లయ్య, సుంచు కిష్టయ్య,మానుపాటి నరసింహులు, మోత్కూరి ఎల్లమ్మ, బూరెల దుర్గమ్మ, బైరగోని జయమ్మ, పయ్యావుల శ్రీలత, కడప లక్ష్మి, జేరిపోతుల ఇంద్ర, బాదం ఎల్లమ్మ,మాచర్ల మమత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం...

శాయంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరూ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ప్రధానోపా ధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కిషన్ ను గుర్తు చేసుకుంటూ ఆయన విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన విధానాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గుర్తుంచుకోవాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల స ం



క్షేమంకోసంవారిని బా వి భరత పౌరులుగా తీర్చిది ద్దాలని తెలిపారు. ఈ కా ర్యక్రమ ం లోవిద్యార్థులు ఉపా ధ్యాయులను పూ ల మా లతో, నూతన వ స్త్రాలతో సన్మానించి ఆ శీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో పాఠ శా ల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా, మౌనిక తదిత రు లు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి పెంకుటిల్లు నేలమట్టం,




శాయంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పాత పెంకుటిల్లు నేల మట్టమయ్యాయి, మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన జరుపుల బాలు పెంకుటిల్లు పూర్తిగా నేలమట్టం అయిందని బాధితులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కూలిపోయే సమయానికి ఆ ఇల్లులో ఎవ రూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలి పారు. భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అధికా రులు తమ ఇళ్లను పరిశీలించి తమకు న్యాయం చేయాలని బాధితు లు వేడుకుంటున్నారు.

# పురుగు మందుల పిచికారి సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి,



## ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది రాంబాబు,

శాయంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : రైతులందరూ పిచికారీ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని పల్నాటి రాంబాబు అన్నారు. మండలంలోని ఆరెపల్లి గ్రామములో గురువారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న హెచ్ ఎం ప్రాజెక్టులో భాగంగా రైతులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పురుగు మందుల పిచికారీ సమయాల్లో తప్పనిసరిగ పి పి ఈ లను,శరీరాన్ని కప్పి ఉంచే విదంగా హెల్మెట్, కంటి అద్దాలు, మాస్క్ , గ్లౌసులు ధరించాలని మరియు రైతుకు వీలైతే బూట్లను కూడా ధరించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ పురుగుమందు అవశేషాలు శరీరం మీద పడి అనేక చర్మవ్యాధులు వస్తున్నాయని అంతేకాకుండా అనారోగ్యం బారిన పడే పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కావున ప్రతి రైతు కచ్చితంగా పిచికారిల సమయంలో పి పీ ల ను ధరించడం వల్ల పురుగుమందుల అవశేషాలు శరీరంలో వెళ్లకుండా చూస్తాయని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు పత్తి క్షేత్రాలలో పత్తి మొక్కలకి శ్వాసక్రియ ఆడక పత్తికి ఎర్రబడం వల్ల పత్తి ఎండు తెగులు వచ్చేటువంటి అవకాశం ఉంటుందని వెంటనే నీరు నిలవకుండా చూడాలని అన్నారు. ఈ శ్వాసక్రియ19-19-19 ఎన్ పి కే లాంటివి పిచికారి చేయడం వల్ల పత్తిలో ఈ యొక్క తెగుళ్లను నివారించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ రైతులు గుండారపు. బుచ్చిరెడ్డి,గుండారపు మహేందర్ రెడ్డి, వడాల. ఆగిరెడ్డి, లక్ష్మరెడ్డిచెరుకు గోపాల్రెడ్డి దమరకొండ నర్సింహా స్వామి,ఏడ్డే. నాగేశ్వర్ రావు ఏడ్డే రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,



శాయంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనం శ్రీవాణికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ వారు ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆమెకు దక్కడంతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు వివిధ రకాల కృత్యల ద్వారా బోధన చేయటమే కాకుండా రాష్ట్ర స్థాయి సెమినార్లకు ఎన్నిక కాబడి అదేవిధంగా సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర రాష్ట్రస్థాయికి కూడా ఎన్నికైంది. విద్యార్థులకు చేస్తున్న సేవలకు గాను జిల్లా విద్యాశాఖ వారు ఈ అవార్డును అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు అవార్డు పొం దిన శ్రీవాణిని అభినందించారు.

# వ్యాధులు రాకుండా చూడండి డీఎంహెచ్వో వెంకటరమణ



నర్సంపేట/ప్రజాజ్యోతి : నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట మండల ంలోని బానోజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ మీద విచా రించినారు అదేవిధంగా జ్వర పీడితుల గూర్చి ఆరా తీసి డెంగ్యూ జ్వరాల నియంత్రణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి ప్రతి శుక్రవారం డ్రైడేను విధిగా పాటించి ప్రతి గ్రామాలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వ్యా ధుల నియంత్రణ చేసి తగిన చికిత్సను అందించి పారిశుద్ధ పనులను సక్రమంగా గ్రామ పంచాయితీ సిబ్బంది చేసేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ అరుణ్ చంద్ర డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మా గ్రామానికి ప్రత్యేక అధికారి ఉన్నాడా ?



శాయంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : మా గ్రామానికి ప్రత్యేక అధి కారిని నియమించారా లేదా, గ్రామ పంచాయతీ సెక్రెటరీని ప్రజలు అడిగితే ప్రత్యేక అధికారి ఎవరో ఉన్నాడో లేడో నాకే తెలియదు అనే సమాధానం గ్రామ ప్రజలకు వినిపిస్తుంది. మండలంలోని రాజుపల్లి గ్రామానికి ప్రత్యేక అధికారి లేక పంచాయతి సెక్రటరీ ఉన్నా కూడా లేనట్టుగానే మా గ్రామం పరిస్థితి ఉందని ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు వాపోయారు . పారిశుద్ధ్యం లోపించి ఎక్కడ చూసినా గుంతలు మురుకునీరు తడిచిన చెత్తకుప్పలతో దర్శనమిస్తున్నాయి, దీంతో దోమలు ఎక్కువై ప్రజలు అంటు వ్యాదుల బారిన పడుతున్నారు .గ్రామంలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు కనీసం మా గ్రామానికి ప్రత్యేక అధికారి ఎవరు తెలియదని మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడు లేడని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు నీటి సరఫరా పారిశుధ్య పనుల పై గ్రామపంచాయతీ కార్యదర్శి,సిబ్బంది పట్టించుకున్న పాపాన లేరని మా గ్రామం రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి వాహనదారులకు ప్రమాదాల బారిన పడుతున్నారు. గ్రామ ప్రజలు బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు మా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ సందర్శించిన దాఖలు లేవని అన్నారు.ఈ వర్షాకాలం ప్రభావం వల్ల దోమలు ఈగలతో అంటువ్యాధులు ప్రభలి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరువ తీసుకొని అధికారులపై చర్యలు తీసుకొని మా గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజి మండల కో. ఆప్షన్ షేక్ . గౌస్, మల్సాని మాధవరావు, నర సింహారావు, లక్ష్మణరావు,గజ్జల బుచ్చయ్య,కోసరి మహేందర్, పొన్నం రవి, మాజీ వార్డు సభ్యులు గడ్డం రాజు, తిరుపతిరావు నర్సింగరావు తదిత రులు పాల్గొన్నారు.

# కేసముద్రం పర్యటనకు త్రిపుర గవర్నరు ఇంద్రసేనారెడ్డి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి) :గురువారం కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి,పర్యటనకు వచ్చిన త్రిపుర గవర్నర్ గౌరవ ఎన్.ఇంద్రసేనారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, తదితరులు,అభినవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు,సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించడానికి వచ్చిన త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, మాట్లాడుతూ, ప్రధానమంత్రి డ్రోన్ పథకం ద్వారా సులభతరమైన పద్ధతిలో వ్యవసాయం చేయడం కోసం సబ్సిడీ ద్వారా డ్రోన్ తదితర పరికరాలను అందజేయడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం చాలా అవసరమని, ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు, ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువులు ద్వారా పండించిన పంటలను తీసుకోవడం వలన ఆరోగ్యంగా దృఢంగా ఉంటారని ఆయన తెలిపారు, పూర్వకాలంలో ఇదే పద్ధతులను కొనసాగించారన్నారు,పడిపశు సంపద కలిగిన కుటుంబాలు చాల సంతోషంగా ఉంటాయని తెలిపారు, త్రిపుర ఇతర రాష్ట్రాలలో ఆర్గానిక్ పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు, ప్రధానమంత్రి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని ఆయన చేసే ప్రతి కార్యక్రమాల్లో ఆర్గానిక్తో కూడిన వంటకాలు భోజనం కల్పిస్తారని అన్నారు,అంతకుముందు డ్రోన్ టెక్నాలజీతో ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేపడుతున్న గుర్రం మమత, కుంట అమృత చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్డీవో అలివేలు, కార్యక్రమం నిర్వాహకులు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు దశాబ్దాల ఆత్మీయ సమ్మేళనం.

తొర్రూరు,సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి) : తొర్రూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో1974-75 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు సుమారు 40 మంది ఐదు దశాబ్దాలు అనంతరం గురువారం స్థానికంగా ఆత్మీయ పూర్వ విద్యార్థులసమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత, కలుసుకున్న ఈ మిత్రులందరూ తమ తమ అనుభవాలను, తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకొని, తమ నుండి వీడిపోయిన సహచర విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అంజలి ఘటించారు. 50 సంవత్సరాలు విడిపోయిన తమ స్నేహితులను ఒక వేదిక మీదికి చేర్చడం ఒక అద్భుతమని, 64 సంవత్సరాల పైబడిన వారందరూ మరల కలుసుకొని మాట్లాడుకోవడం,తాము ఐదుతరాలను చూశామని వారి నుండి నేర్చుకున్న అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు గంటా రామ్ రెడ్డి , ఉపాధ్యాయులు అనుమాండ్ల వెంకట్ రెడ్డి , పి కిషన్ రావు తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అర్థశతాబ్దం తర్వాత అందరిని ఒకే చోట కలుసుకునేలాగా చేసిన నిర్వాహకులను అభినందించారు.



# సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి.





## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి..సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు.గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, స్టాక్ రూమ్ ను, వంటశాలను ఆమె పరిశీలించారు. విద్యా బోధన, హాస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వసతి గృహాలను మరింత బలోపేతం చేస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందు లు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే



తమ దృష్టికి తీసుకురావాలన్నారు.టాయిలెట్స్ ను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోతహశీల్దార్ శ్రీనివాస్, ఎం.పీ.డి.వో.కిషన్,ప్రిన్సిపాల్ సరిత ,హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు.

రాయపర్తి మండలం సెప్టెంబర్.5 ప్రజా జ్యోతి..మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవిచంద్ర పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు, బ్రహ్మ, గురు విష్ణు గురుదేవో మహేశ్వర, గురు సాక్షాత్ పరబ్రహ్మ ,తస్మైశ్రీ గురవేన్నమః. అన్న నానుడి ప్రకారం ఏ విద్యలోనైనా రాణించాలంటే గురువు యొక్క ప్రాధాన్యత ముఖ్యమని అలాంటి గురువులను స్మరించకు మన అదృష్టమని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో విచిత్ర వేషధారణలు వేయించి గ్రామస్తులను తల్లిదండ్రులను అలరింపజేశారు. ఈ వేషధారణలో పాల్గొన్న వారి పేర్లను ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక ఉపాధ్యాయుడి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఎదిగినా మహోన్నత వ్యక్తి అని అతని జయంతిని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయ దినోత్సవం గా




జరుపుకోవడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వివిధ వేషధారణలో పాల్గొన్న విద్యార్థులు ఎంఈఓ గా అక్షయ కరస్పాండెంట్ గా పాల్సన్, హెచ్ఎం గా భానుప్రియ, మన శ్రీ,ముస్కాన్, భానుప్రియ, అకిత నవ్య శ్రీ ఐశ్వర్య, నిధి శ్రీ, ఆయేషా నీది శ్రీ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హెచ్ఎం ఉమారాణి ఉపాధ్యాయులు మహేష్, సబిత, అనురాధ ,భాగ్యలక్ష్మి, జ్యోతి, అన్నపూర్ణ, స్వర్ణలత ,స్రవంతి షమీనా, జరీనా, పూజ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

పర్వతగిరి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :పర్వతగిరి మండల కేంద్రం ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొట్ల గీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ గురువులను పూలమాలలతో,బహుమతులతో, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు.



తొర్రూరు,సెప్టెంబర్05 (ప్రజాజ్యోతి) : తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో అధ్యక్షులు ఇట్టె సోమరెడ్డి అధ్యక్షతన బండపల్లి భాస్కరచారీ రిటైర్డ్ టీచర్ ను ఘనంగా సన్మానించారు.మాజి రాష్ట్రపతి,తత్వవేత్త, భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను హాజరైన సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎ కృష్ణారెడ్డి, మన్నూరు కోటయ్య, మాసిరెడ్డి, రాజ లింగం, డి వెంకటరెడ్డి, సోమయ్య, రామస్వామి, మల్లయ్య, చెన్నోజు విజయ్ కుమార్ 20 మంది పెన్షనర్స్ పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధితో గాంధీనగర్లో యువకుడు మృతి

## పరామర్శించిన ములుగు జడ్పీ చైర్మన్ నాగజ్యోతి



కొత్తగూడ సెప్టెంబర్5 (ప్రజా జ్యోతి) : కొత్తగూడ మండల కేంద్రం గాంధీనగర్లో మల్లెల విజయ్ 35 అను అతను గత రెండు రోజుల నుండి డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నాడు. తనకున్న ఆర్థిక పరిస్థితి వల్ల హాస్పిటల్ వెళ్లలేక ఇంట్లోనే పడుకున్నాడు రక్త కణాలు తగ్గి ఈరోజు పరిస్థితి విషమిం చడంతో తన బంధువులు నర్సంపేట హాస్పిటల్ పంపించగా నర్సంపేట చేరుకునే లోపే తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న ములుగు జడ్పి చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి సాయంత్రం నాలుగు గంటలకు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు వర్షాలు అధికంగా పడడం వల్ల దోమలు ఎక్కువయ్యాయి ఇ ంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రముత్తంగా ఉండలి జ్వరాల పట్ల నిర్లక్ష్యం చేయకుండా హాస్పిటల్లో చూపించుకోవాలి. ఆరోగ్యశాఖ వాళ్ళు గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ, అజ్మీరా రవి, వాసం వెంకన్న, బొల్లు రవి,ఆవుల సతీష్, నక్క సాంబయ్య, ఢిల్లీ మోహన్రావు, బుర్కా మల్లయ్య, ఆగబోయిన రాజయ్య ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# సరైన పోషకాహారాలతోనే గర్భిణీలకు సంపూర్ణమైన ఆరోగ్యం

### -ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత

### మొగుళ్ళపల్లిలో ఘనంగా పోషణ అభియాన్ మాసోత్సవం



మొగులపల్లి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి :గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారాలు తీసుకోవడంలోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత అన్నారు. మొగుళ్ళపల్లిలోని అంగన్వాడీ-1 సెంటర్ లో పోషణ అభియాన్ మాసోత్సవాలను అంగన్వాడీ టీచర్ బుర్ర అనిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో లభ్యమయ్యే పౌష్టికాహార పదార్థాలను గర్భిణీ స్త్రీలు సమయానికి సక్రమంగా తీసుకున్నట్లయితే ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనిస్తారన్నారు. అదేవిధంగా కొందరు గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో రక్తం సరిగా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని, అలాంటి ఇబ్బందులను అధిగమించాలంటే పౌష్టికాహారమైన అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను విధిగా తీసుకోవాలని, తద్వారా రక్తహీనత పూర్తిగా తగ్గిపోయి, శిశువులకు సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు స్వప్న, అరుణ, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం



నర్సంపేట/ప్రజాజ్యోతి :జెడ్ పి హెచ్ ఎస్ గురిజాల పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ గ్రామ విద్యాభివృద్ధి కమిటీ సంయుక్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడి రామచంద్ర రావు అధ్యక్షతన జరిగిన ఈ గురుపూజోత్సవం విద్యార్థుల ఆటపాటలతో కన్నుల పండుగగా జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుడి రామచంద్ర రావు మాట్లాడుతూ సమాజంలో అత్యున్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు సమాజానికి అవసరమైన అన్ని రకాల ప్రొఫెషనల్ తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడేనని మానవీయ విలువలతో కూడిన సాధికారత కలిగిన సమాజాన్ని ఏర్పాటు చేయడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని ఉద్ఘాటించారు సర్వేపల్లి వారసులుగా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తరగతి గదిలో తన విశ్వరూపాన్ని ప్రదర్శించి విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న నిగూఢశక్తులను వెలికి తీసి వారిని భావిభారత పౌరులుగా శాస్త్రవేత్తలుగా వైద్యులుగా సమాజాన్ని సంస్కరించే మేటి పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడేనని అందుకే సమాజానికి ఉపాధ్యాయుడే దిక్సూచియని అన్నారు విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నడుచుకొని అమ్మానాన్నలు ఉపాధ్యాయులు గర్వించే స్థాయికి చేరుకోవాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ డైరెక్టర్ గ్రామ విద్యాభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు విద్యార్థిని విద్యార్థులు తమ గురుదక్షిణగా తమ స్వహస్తాలతో రూపొందించిన గ్రీటింగ్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఎద సరిత, సభ్యులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గాదె సాంబయ్య, ఉపాధ్యాయులు పి అర్పిత ఈ చంద్రశేఖర్ ఎంఏ సాదత్ ఏ చంద్ర కల ఎండి రాయ బోస్ ఎం నాగరాణి బి రవి కుమార్ బి రవీందర్ రమేష మరియు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా.. "సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాల"

### -ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్నం భోజనం అమలు చెయ్యాలి

### -పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు మర్రి మహేష్ యాదవ్ డిమాండ్




సంగెం,సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి):సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ) ఆధ్వర్యంలో గురువారం రోజున ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మర్రి మహేష్ యాదవ్ మాట్లాడుతూ..విద్యార్థులకు వాష్ రూమ్స్ లేవని ఉన్న వాటిని క్లీన్ చేయడానికి స్కావింజర్స్ లేరని,ప్రయోగశాలలో ప్రయోగాలకు కావలిసిన లిక్విడ్స్ లేవని కాలేజీ మొదలై మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు విద్యార్థులకు టెక్స్టుక్స్ ఇవ్వలేదని కాల్స్ రూమ్స్ లో ఫ్యాన్స్ లేవని కాలేజీ మెయింటెనెన్స్ కి కనీస ఫండ్స్ వస్తలేదని కాలేజీ నడవటానికి రోడ్డు కూడా లేకుండా మొత్తం బురదతో ఉన్న రోడ్డు పరిసర ప్రాంతమంతా నీటితో నిండి గడ్డి మొలిచి ఈగలు దోమలతో ఉందని అన్నారు.అంతేకాకుండా ప్రభుత్వం జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం.




తొర్రూరు,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :తొర్రూరు మండలం పోలేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని గురుపూజోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విమలాదేవి, సహ ఉపాధ్యాయురాలు స్వాతి, భీమా,శ్రీనివాసరావు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి.:రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నర్సింగం మనుమరాలు 21 వ రోజు ఫంక్షన్ కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంద్ మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగల నర్సయ్య,పాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల పార్టీ నాయకులు చందు రామ్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన బట్టల షాపును ప్రారంభోత్సవం చేసిన చిట్యాల మార్కెట్ చైర్మన్



టేకుమట్ల సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి న్యూస్ : చిట్యాల మండలం గిద్దముత్తారం గ్రామానికిచెందిన సోలోత్ రాజేష్ నాయక్ టేకుమట్లమండల కేంద్రంలోబట్టలషాప్ ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథులుగా చిట్యాలమార్కెట్ కమిటీచైర్మన్ గుమ్మడి శ్రీదేవి,టేకుమట్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడు తూమండల కేంద్రంలోఏర్పాటు చేసినఈబట్టలషాపు మండలప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అలాగేఒకరికింద ఉద్యోగంచేసి ఇబ్బందులుపడేకన్నా సొంతవ్యాపారాలతో యువతఆర్థికంగా బలపడాలని యువతకు పిలిపించారు. ఈ కార్యక్రమం లోచిట్యాల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు గూట్లతిరుపతి,మాజీ జెడ్పిటిసిఓరం సమ్మయ్య,కోయల చిరంజీవి,ఎలబోయిన రాజేందర్, వంగ నరేష్, బొల్లుసరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దళిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘన సత్కారం

టేకుమట్లసెప్టెంబర్05 ప్రజాజ్యోతిన్యూస్ :డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భం గాగురువారం మండలకేద్రంలో మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోదళిత ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు ఆత్మీయసన్మాన కార్యక్రమంచేయడం జరిగింది.ఈకార్యక్రమంలో మాతృశ్రీఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాతృశ్రీ సంస్థనుండిఅనేకసేవా కార్యక్రమాలుఅనేక సంవత్సరాల నుండి చేయడం జరుగుతుంది.దాంట్లో భాగంగా ఈరోజుఅనేక క్లిష్టపరిస్థితులు, ఒడిదుడుకులను ఎదుర్కొనిసమాజంలో ఉపాధ్యాయులుగా స్థిరపడిఅందరికి ఆదర్శప్రాయంగా ఉన్నందుకువారినిఆదర్శంగా తీసుకొనియువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జి.పద్మపీజీహెచ్ఎం రాఘవరెడ్డిపేట,కే.సుధాకర్,ఏం,సదయ్య,గంపల స్వామి,సోమిడిస్వామి, వెల్పుంస్వామి,సంగిప్రవీణ్,అంబేద్కర్ఇస్ట్ శాస్త్రా ల కిరణ్, అంబాలసుమన్,అందేకుమార్,గడ్డంతిరుమలేష్, మారపల్లి రాజ్



కుమార్,జర్నలిస్ట్ కొంద్రరమేష్, ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు రేణుకుంట్లశంకర్,బొజ్జపల్లిప్రభాకర్, సోమిడితి రుపతి,మాతృశ్రీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ దాసారపు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా చోల్లేటి మాదవరెడ్డి జన్మదిన వేడుకలు..

## -కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





సంగెం,సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి): సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం రోజున సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి వృద్దులకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రేసిడెంట్ మెట్టుపల్లి రమేష్,యూత్ అధ్యక్షులు ఆగపాటి రాజు(ఎపీఆర్),మండల నాయకులు కందకట్ల నరహరి,అచ్చ నాగరాజు,బొల్లెబోయిన కిషోర్,పులి సాంబయ్య,పోతుల ప్రభాకర్,కావటి వెంకటయ్య,గోపాల్,గుగులోత్ రమేష్ బాబు,జున్న రాజమల్లు,జున్న రమేష్,గుండేటి బాబు,యూత్ నాయకులు కావటి రాజు,జున్న రాజు కుమార్,శ్రీకర్,రాజు కుమార్,రియాజ్,గుండేటి రాజేష్,మహిళా నాయకురాళ్లు అప్పాల కవిత,కరుజుగుత్త రమ,తదితరులు పాల్గొన్నారు

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :వరంగల్ నగరం రంగశాయిపేటలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు అహర్నిశలు పరితపించే ఉపాధ్యాయుల సలహాలు సూచనలను ప్రతి విద్యార్థి పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యనందించే గురువులను సన్మానించారు. తదుపరి లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ అధ్యక్షుడు అనిల్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపా ధ్యాయులు సాలెహా, సాయి కృష్ణ, పూర్ణిమ, ప్రవీణ్, కృష్ణవేణి, తులసి, తస్లీమా, ఫర్హాత్, రజిత, మానస, లైన్స్ క్లబ్ వారియర్స్ సభ్యులు లయన్ డా. ఆకారపు రాజగోపాల్, లయన్ కందికొండ కుమారస్వామి, లయన్ సత్యనారాయణ, లయన్ ఆకారపు మోహన్,లయన్ మండ రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ ఎస్ వీ లో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



మొగుళ్లపల్లిసెప్టెంబర్5 ప్రజా జ్యోతి :మొగుళ్ళ పల్లి...మండలంలోని ఇస్సి పేట గ్రామంలో గల శ్రీ సరస్వతి విద్యాలయం (ఎస్ ఎస్ వి )లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ బి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని అన్నారు. మంచి సమాజ స్థాపనకు నిర్దేశకుడు ఉపాధ్యా యు డన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని తెలిపారు. మనకు తెలియని విషయాలను చెప్పే ఎవరైనా మనకు గురువుతో సమానం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి, స్వీట్లు పంపిణి చేశారు.. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గుండారపు రమేష్, ప్రధానోపాధ్యాయులు డి.రవీందర్డైరెక్టర్ చెక్క స్వప్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్, రమ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంవీ.కృష్ణా రావు, దాస్యం రూపావతి టీచర్స్ డే సందర్భంగా ఘన సన్మానం





నర్సంపేట/ప్రజాజ్యోతి : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక విజిడం స్కూల్ హెడ్మాస్టర్ అండ్ కరస్పాండెంట్ జావీద్ అండ్ జహంగీర్, రిటైర్డ్ తెలుగు పండిట్ ఎంవీ కృష్ణారావు సన్మానించారు, హెడ్మాస్టర్ జావిద్ మాట్లాడుతూ కృష్ణారావు సేవలను కొనియాడారు వారి శిష్యులు మా పాఠశాలలో పనిచేస్తున్నారని చాలామంది అనేక రకాల ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నారని,వివరించారు,అట్లాగే సీనియర్ ఇంగ్లీష్ విభాగం ఉపాధ్యాయని దాస్యం రూపావతి కూడా మదర్స్ ల్యాండ్ హై స్కూల్ కార్సపాండెంట్ పాశికంటి.రమేష్ వనిత, ఉత్తమ ఉపాధ్యాయని అని అంకితభావం పిల్లల పై శ్రద్ద చూపి 20 సంవత్సరాలనుండి నిరంతరం విద్యా భోదన అందిస్తూ ఉన్నందులకు ఘనంగా విద్యార్థులు సన్మానించుకున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




రఘునాథపల్లి, సెప్టెంబర్ 5 ( ప్రజాజ్యోతి) :భారత మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్థానిక లయన్స్ క్లబ్ అఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను శలువా తో సత్కరించి ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కొవ్వొత్తి లా కరుగుతూ విద్యార్థులకు వెలుగునిచ్చే నిరంతర కృషి చేస్తారని అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, లక్ష్మణ్ క్లబ్ కార్యదర్శి కరీంకొండ ప్రదీప్ ,కోశాధికారి కోళ్ళ రాజు గౌడ్ , కడారీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు పద్మ కు ఘనసన్మానం



టేకుమట్లసెప్టెంబర్ 5 ప్రజాజ్యో తి న్యూస్ : మండలంలోని రాఘవరెడ్డిపేట ప్రభుత్వపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోశికపద్మ ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థుల సంఖ్యనుపెంచేందుకు సొంతఖర్చులతో విద్యార్థులకుబస్ పాసులు, అలా గే బస్సు సౌకర్యంలేని గ్రామాలకు సొంత కారులోవిద్యార్థులను తీసుకురావడం విషయంతెలుసుకున్న తెలంగాణకార్మిక సంఘంమండల అధ్యక్షులునేరెళ్లరామకృష్ణగౌడ్, గురువారంరోజున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ ఉపాధ్యాయురాలిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగారామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లను బలోపేతానికి,పరిరక్షించుతు విద్యార్థుల భవిష్యత్తునుతీర్చిదిద్దే ఉపాధ్యాయురాలు ఎంతోమందికి ఆదర్శంగానిలుస్తుంది ఇలాంటి ఉపాధ్యాయులను ప్రోత్సహించి సహకరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన వజ్రం నాగేశ్వరరావు



గార్ల,సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి ): గార్ల మండల కేంద్రము కి దగ్గర లో ఉన్న గార్ల ప్రభుత్వ ఆసుపత్రి లో ఈ రోజుఉ పాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ కవి, రచయిత, రిపోర్టర్, వజ్రం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ హస్పటల్ లోని డాక్టర్ రాజ్ కుమార్, తోటి విలేకరులు ఈశ్వర్ లింగం, శాంతికుమార్, జాన్, మరియు రమా హెడ్ సిస్టర్, స్టాఫ్, కలసి పేషెంట్లకు, ఓపి పేషెంట్ల అందరికీ పండ్లు పంచి పెట్టడం జరిగింది. ఈ విధంగా నిత్యం ప్రతి సంవత్సరం వజ్రం ఉపాధ్యాయులుగా పని చేసినందున పేదవారికి అనేక రకాలుగా సహాయ సహకారాలు చేస్తూ ఉండడం పలువురు మేధావులు పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# నేడే జనగామలో సుద్దాల అశోక్ తేజ శూద్ర గంగ స్వీయ కావ్య గానం

జనగామ సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి ) :ఈనెల 6 న జనగామ లోజాతీయ అవార్డు గ్రహీత, సినీ కవి డా.సుద్దాల అశోక్ తేజ రచించిన శూద్ర గంగ స్వీయ కావ్య గానం పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పొపా),జనగామ రచయితల సంఘం (జరసం) సంయుక్త అధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ బుధవారం జనగామలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు.శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్థానిక జనగామ సూర్యాపేట రోడ్ లోగల కెమిస్ట్రీ భవన్ లో నిర్వహిస్తారని కార్యక్రమ నిర్వహకులు నిర్వాహకులు బల్ల శ్రీనివాస్,కార్యక్రమ సమన్వయకర్త,సభాధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్ తెలిపారు.సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) దోర్నాల వెంకటేశ్వర్లు,మంతెన వీర నర్సయ్య,దేవరాజు,కవులు కళాకారుల ఐక్య వేదిక




జనగామ జిల్లా కన్వీనర్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం అధ్యక్షుడు అయిలా సోమనరసింహ చారి,శ్రీ శ్రీ కళా వేదిక రాష్ట్ర కార్యదర్శి లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందం,బూరెల రామకృష్ణ వెల్దండ పిట్టల ఆంజనేయులు,లక్ష్మణ్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా స్వర్గం రమేష్



టేకుమట్లసెప్టెంబర్05 ప్రజాజ్యోతిన్యూస్ :సర్వేపల్లిరాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లిజిల్లా కలెక్టరేట్ లో గురువారం ఉపా ధ్యాయ దినోత్సవం నిర్వహించారు. అందులోభాగంగాజిల్లాఉత్తమ ఉపాధ్యాయునిగా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట ఎం.పి.పి. ఎస్, స్వర్గంరమేష్ ఎస్.జి.టి జిల్లాఉత్తమ ఉపాధ్యాయునీగా ఎన్నికైనారు. కలెక్టర్ రాహుల్ శర్మ,భూపాలపల్లిఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు, జడ్పీసీఈఓ,జిల్లా విద్యాశాఖఅధికారి ముద్దమల్లరాజేందర్, చేతులమీ దగా ప్రశంస పత్రం,మెమోంటో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## విద్యనేర్పిన గురువులకు సన్మానం





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి) :ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రంగశా యిపేట, శంభునిపేట 21 కాలనీల అధ్యక్షులు కర్నె రవీందర్ తనకు బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన గురు వులను సన్మానించారు. గురువులు రాజశేఖర్, రాజ మౌళి లను శాలువా కప్పి బాల్యంలో వారితో గడిపిన క్షణాలను గుర్తుచేసుకొని ఆనందపడ్డారు. ప్రతి వ్యక్తి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమని, గురువు లేనిదే జీవితం లేదని అన్నారు. తల్లి, తండ్రి తర్వాత గురువునే దైవంగా భావిస్తారని అంతటి గొప్ప స్థానం గురువుకు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకం: కరస్పాండెంట్ మల్సూర్

డోర్నకల్ సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి)....మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు లిటిల్ మైండ్ పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఘనంగా నిర్వహించారు. లిటిల్ మైండ్ స్కూల్ టీచర్ల ఆధ్వర్యంలో కస్పాండెంట్ గోగుల మల్సూర్, ప్రిన్సిపాల్ మహేశ్వరిలకు స్కూల్ టీచర్స్ శలువా తో సత్కరించి ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గోగుల మల్సూర్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కొవ్వొత్తి లా కరుగుతూ విద్యార్థులకు వెలుగునిచ్చే నిరంతర కృషి చేస్తారని అన్నారు. సమాజానికి అవసరమైన అన్ని రకాల ప్రొఫెషనల్ తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడైనని మానవీయ విలువలతో కూడిన సాధికారత కలిగిన సమాజాన్ని ఏర్పాటు చేయడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని ఉద్ఘాటించారు సర్వేపల్లి వారసులుగా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తరగతి గదిలో తన విశ్వరూపాన్ని ప్రదర్శించి విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న నిగూఢశక్తులను వెలికి తీసి వారిని భావిభారత పౌరులుగా శాస్త్రవేత్తలుగా వైద్యులుగా సమాజాన్ని సంస్కరించే మేటి పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడైనని అందుకే సమాజానికి ఉపాధ్యాయుడే దిక్సూచియని అన్నారు విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నడుచుకొని అమ్మానాన్నలు ఉపాధ్యాయులు గర్వించే స్థాయికి చేరుకోవాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో శాంతి, స్వరూప,భవాని,భాగ్యలక్ష్మి, కవిత,శ్రీలత,రోజా,సుభద్ర తదితరులు పాల్గొన్నారు



# జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధ్యక్షతన వరంగల్ నగరం లోని ఆకుతోట ఫంక్షన్ హాలులో డా. సర్వే రాధా కృష్ణ పుట్టిన రోజు సంధర్భంగా నిర్వహించు గురుపూజోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగ ల్ ఎం.పి కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాస న సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగ రాజు తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు. ముం దు గా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రుల తర్వాత గురువులే బాధ్యత వహించాలని అన్నారు. చిన్నత నం నుండే పిల్లల్లో పెద్ద అయ్యాకా ఏమి అవ్వాలో అన్న ఆలోచ నను కల్పించి వారిని మంచి మార్గంలో నడిపించేలా చూడాలని అన్నా రు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి న మొ దటిసారిగా 30 మంది టీచర్లకు పదోన్నతి కల్పించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి దని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ కొన్ని ఇబ్బందులు పడుతున్నాయని వాటిని అధి గమించుటకు యంత్రాంగం కృషిచేసి పిల్లలకు నాణ్యమైన విద్య అందిం చాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. వర్ధన్నపే ట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన మొ ట్టమొదటి సారి శాసనసభలో 317 జి ఓ పై మాట్లాడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాలో వివిధ గ్రామాలలో డ్రగ్ మాఫియా వ్యాప్తి చెందు తుందని, దానిని అధిగమించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థు లను తల్లి దండ్రుల కంటే ఎక్కువ బాధ్యత వహించవలసి ఉం టుందని గుర్తు చేశారు. పిల్లలకు చదువుతో పాటు వ్యాయామం కూడా ముఖ్యం అ న్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా టీచర్లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 59 మంది ప్రభు త్వ, ప్రైవేటుపాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్య యు లు గా గుర్తి ంపు పొందిన ప్రముఖులచే ప్రతిభా పురస్కారా లు అం దించ దం జరి గింది. ఉపాధ్యాయుల దినోత్సవం వేదిక గా సాం స్కృతిక కార్యక్ర మాలు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫి కె ట్స్ ప్రధానం చేయనైనది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ జిల్లా సై న్స్ టీచర్ శ్రీనివాస్,తదితరులు జిల్లాలో గుర్తింపు పొందిన ఉత్తమ ఉపా ధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పంచకం నర్సయ్య



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) : ఉపా ధ్యాయ దినోత్సవం (గురు పూజోత్సవం) సంద ర్భం గా నగరంలోని రంగశా యిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాం డెంట్ పంచకం నర్సయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. పాఠశాల విద్యాశాఖ వ రంగల్ జిల్లా ఆధ్వర్యంలో నగరంలోని ఉర్సుగుట్ట వద్ద గల ఆకుతోట క న్వెన్షన్ లో గురువారం జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్ర ధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ డా. సత్య శారదలు అరవింద పబ్లిక్ స్కూల్ కర స్పాండెంట్ పంచకం నర్సయ్యకు ప్రశంసా పత్రం, మెమొంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. గత 20 సంవత్సరాలు వివిధ ప్రైవే ట్ పాఠశాలలలో ఉపాధ్యాయునిగా, 10 సంవత్సరముల నుండి కర స్పా ండెంట్ గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్ప డమే కాకుండా తల్లిదండ్రులకు, సమాజానికి చేస్తున్న సేవలను గుర్తిం చిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యా య అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పంచకం న ర్సయ్య మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని అన్నా రు. అవార్డు రావడం పట్ల ట్రస్మా (వడుప్సా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు, జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి, ప్ర ధాన కార్యదర్శి బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి దండాపంతుల రా మ్మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ ముఖ్య సలహాదారు కా సం చంద్రారెడ్డి, సలహాదారు రాంపెల్లి రవి, ఉపాధ్యక్షులు మచ్చిక వెం కటేశ్వర్లు రాధాకృష్ణ, వరంగల్ జోన్ అధ్యక్షులు బొల్లం కనకయ్య, ప్రధా న కార్యదర్శి విలియం, కోశాధికారి సుధీర్, జిల్లా విద్యాశాఖ అధికారు లు,ప్రజాప్రతినిధులు,నాయకులుపంచకం నర్సయ్యను అభినందించారు.

# సంఘమిత్ర కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు.




భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి సెప్టెం బ ర్ 5.: సర్వేపల్లి రాధా కృష్ణన్ ఆశయాలను వి ద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సంఘ మిత్ర కళాశాల ప్రిన్సి పాల్ ఎలుగూరి హరి కృష్ణ అన్నారు. గురు వారం సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సంద ర్భంగా భూపాలపల్లి జి ల్లా కేంద్రంలోని సం ఘమిత్ర డిగ్రీ, పీజీ క ళాశాలలో కళాశాల క రస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన, ప్రిన్సిపల్ హరికృష్ణ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5వ తేదీన జన్మించిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధ్యాయునిగా, ఉప రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా ఎన్నో పదవులు అలంకరించారని, ఆయన యొక్క ఆశయాలను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం పాఠాలు బోధించిన విద్యార్థులు, కళాశాల లెక్చరర్లను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, రవీందర్, నరేష్, ప్రవీణ్, రాజు, మమత, అనూష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీలు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు



ఇనుగుర్తి సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని పలు రేషన్ షాపులపై గురువారం టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బానోతు రాజు,ఎన్నమల్ల భారతి,గబ్బిటి సురేష్ మరియు పలు రేషన్ డీలర్ల షాపులలో తనిఖీలు చేసి రేషన్ బియ్యం నాణ్యతను,బియ్యం బస్తాలను రవాణా చేసిన రైస్ మిల్లర్ల లేబుల్స్ మరియు బియ్యంలో క్రిమి కీటకాల కలుషితాన్ని పరిశీలించి బియ్యం శాంపిల్స్ సేకరించి క్వాలిటీ చెకింగ్ కోసం తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డిస్టిక్ మేనేజర్ కృష్ణవేణి,టాస్క్ ఫోర్స్ అధికారి సాయి చంద్ర,ప్రసాద్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు,




ఎస్సై ప్రమోద్ కుమార్,

శాయంపేట సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి: మద్య సేవించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవిస్తుందని ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు. పరకాల హనుమకొండ రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద గురువారం ఎస్సై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడుకి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఫిట్నెస్ అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినచో జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# భారీ వర్షాలకు మొక్కజొన్న నేలమట్టం



గంగారం సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం ద్రోని వల్ల తెలంగాణ రా ష్ట్రమంతా విస్తరంగా వర్షాలు కురవ డంతో గంగారం మండల కేంద్రం లోని పలు గ్రామాల్లో విస్త రంగా వ ర్షాలతో కూడిన గాలివానకు మక్క జొన్న పంట వేల ఎకరా లు పలు గ్రా మాల్లో నేలమట్టం అయినది కోమట్ల గూడెం నర్సు గూడెం మద్రిగూడెం పలు గ్రామాల్లో మొక్కజొన్న పంట నష్టం అయి నది వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయా లని రైతులు కోరుకుంటున్నారు

# ఆకేరు తో అలమటించిపోయిన రైతులు

## అన్నదాతకి అపారమైన కోట్లలో భారీ నష్టం
## మాజీ మంత్రి రెడ్యా నాయక్

డోర్నకల్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : మహబూబాబాద్ జిల్లాలోని అత్యధిక వర్షపాతం నమోదయి రైతులకు అపారమైన నష్టం వాటిల్లి వందల ఎకరాల నీట మునిగిపోయి రైతుకు తీవ్ర నష్టం కలిగిందని మాజీ మంత్రి రెడ్యానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.డోర్నకల్ నియోజకవర్గ వ్యాప్తంగా 90 చెరువులు తెగి వేల కోట్లు నష్టం ఏర్పడిందని చెప్పారు.ఎన్నడూ లేని విధంగా పకృతి వైపరీత్యాలు కనీవినీ ఎరుగని రీతిలో భయంకరంగా ఆకేరు వాగు ప్రవహించడం 100 సంవత్సరాల చరిత్రలో కూడా ఇలా జరగలేదని వెనకటి వారు చెప్పారు.విద్యుత్ స్తంభాలు ములకలపల్లి ఆకేరు వాగు సమీపంలోనే 200 పైచిలుకు స్తంభాలు విరిగి నేలమట్టమయ్యాయి. వాటిని కరెంటు ఏఈ డీలు త్వరి త్వరగా కరెంటు స్తంభాలను పునరుదించాలని లేనిచో ఇబ్బంది పడతారని వ్యాఖ్యానించారు.గత ఐదు రోజులుగా కురిసిన వర్షాలకు తక్షణమే పంట నష్టం ఎకరాకు లక్ష రూపాయలు సహాయం, ఇండ్లు నష్టపోయిన వారికి 25 వేల రూపాయలు తక్షణమే చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న నష్టపోయిన ప్రజలకు వెంటనే సహాయం చేయాలని సీనియర్ శాసన శాసన సభ్యుడిగా మాజీ మంత్రిగా రెడ్యా నాయక్ మీడియా ద్వారా ప్రభుత్వాన్నీ కోరారు. ప్రభుత్వం వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం కలిగించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి బడ్జెట్ తెచ్చి జరిగిన నష్టాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నంజ్యాల మధుసూదన్ రావు, సామినేని సతీష్ తూల్లూరి లాలయ్య, తోడేటి వెంకటేశ్వర్లు చిన్న బోయిన ఆంజనేయులు, సామినేని చిన్న బాబురావు, సిరికొండ బాబురావు, కందుల మల్లికార్జున్, సిరికొండ రామచంద్రయ్య, రేపాకుల కృష్ణ, చాగర్లముడి శ్రీనివాస్, నల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



## డైమండ్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




హన్మకొండ,, సెప్టెంబర్05(ప్రజా జ్యోతి): జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించు గురువారం భీమారంలో డైమండ్ పబ్లిక్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అత్యద్భుతమైన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయుల గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముప్పిడి జగదీశ్వర్ , డైరెక్టర్లు బందు వెంకట్ , యాట మహిపాల్ రెడ్డి , కనకరాజు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నేడు 42వ డివిజన్ లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) : వినాయక చవితి పర్వదినం సందర్భంగా రంగశాయిపేటలో తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు సహకారంతో శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్ తెలిపారు. రంగశాయిపేట లోని మహిళా స్వశక్తి భవన్ లో జరిగే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ హాజరవుతున్నారు. వినాయకుని మట్టి విగ్రహాలు కావలసిన వారు ఉదయం 10 గంటల నుండి మహిళా స్వశక్తి భవన్ కు వచ్చి ఉచితంగా పొందవచ్చని కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్ కోరారు.

## వరద బాధితులకు 5 లక్షల విలువగల బిస్కెట్లను విరాళంగా అందజేసిన ఐటీసీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాల వల్ల ఏర్పడిన వరదల వల్ల తిండి లేని బాధిత ప్రజలకు అందించడానికి ఐటీసీ హైదరాబాద్ వారు 5 లక్షల విలువగల బిస్కెట్ లను మహబూబాబాద్ జిల్లా కలెక్టరు కు అందచేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రామ్మూర్తి, సుబ్బారెడ్డి, శ్రీరామ్, పుట్టా విక్రం, ధ్రువ్ యాదవ్ మహబూబాబాద్ జిల్లా ఐటీసీ ఏజెంట్ బొల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మట్కా కేంద్రంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి
### - నిర్వాహకుడి అరెస్టు
### - రూ. 32,730 ల నగదు, సట్టా/మట్కా చిట్టీలు స్వాధీనం



వరంగల్ నగరం మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ కు చెందిన బండి రాజు(38) అనే వ్యక్తి అక్రమంగా సట్టా/మట్కా జూదం(ఏజెంట్) ని ర్వహిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు గురువారం టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా దాడి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రాజు అమాయకులైన దినసరి కూలీలు, ఆటో డ్రైవర్ లు, చిరు వ్యాపారాలు చేసుకునే వారికి సట్టా/మట్కా లో వాళ్లకు నచ్చిన సింగల్ డిజిట్ లేదా డబల్ డిజిట్ నెంబర్ ల పైన డబ్బును బెట్టింగ్ పెట్టడం వల్ల అట్టి నెంబర్ లకు సట్టా/మట్కా కి సంబంధించిన వెబ్ సైట్ లో వచ్చిన రిజల్ట్ ఆధారంగా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని నమ్మించి మోసం చేస్తూ, వారి నుండి డబ్బులను తీసుకొని, సట్టా/మట్కా కమిషన్ ఏజెంట్ గా వ్యవహరిస్తున్నాడు. ఇదే క్రమంలో అతను సట్టా/మట్కా ఏజెంట్ గా వ్యవహరిస్తుండగా పట్టుబడ్డాడు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించి, అతనిపై మిల్స్ కాలనీ లో కేసు నమోదు చేశారు.సట్టా/మట్కా, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్, జూదం లేదా పేకాట మొదలగు వాటి ద్వారా తేలికగా డబ్బులు సంపాదించే వారి కంటే డబ్బులు పోగొట్టుకున్న వారే చాలా ఎక్కువ. ఇలాంటి మోసపూరితమైన ఆటలకు ఆకర్షితులై మీరు కష్టపడి సంపాదించిన డబ్బులు అనవసరంగా పోగొట్టుకోకండి. ఇటువంటి వాటికి బానిసలుగా మారకండి. ఒకవేళ ఈ గేమ్ లో డబ్బులు బాగా సంపాదించవచ్చు అనేది నిజమైతే, ఇట్టి గేమ్ కి ఏజెంట్లు వ్యవహరించేవాళ్లు, వారే ఇటువంటి ఆటలు ఆడి డబ్బులు బాగా సంపాదించుకోవచ్చు. కానీ అలా చేయరు కానీ ఏజెంట్ గా మాత్రం వ్యవహరిస్తారు. ఎందుకంటే ఇందు లో డబ్బులు రావని వాళ్లకు తెలుసు. కానీ ఏజెంట్ కి, నిర్వాహకులకు తప్పకుండా కమిషన్ వస్తుంది. కాబట్టి ఇది గమనించి మీ డబ్బులు వృధా చేసుకోవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడులలో టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆధ్వర్యంలోని ఇన్స్పెక్టర్ కె శ్రీధర్ బృందం మరియు మిల్స్ కాలనీ పోలీసులు పాల్గొన్నారు.

## విద్యతో జీవితంలో దేనినైనా సాధించవచ్చు



### ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్

నెక్కొండ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :నెక్కొండ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్. మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులందరూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ఆదర్శంగా తీసుకోవాలని,విద్యతో జీవితంలో దేనినైనా సాధించవచ్చు అని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, మాతృ దేవో భవా, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ అని అన్నారు పెద్దలు అదేవిదంగా చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలి అన్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్, బద్రు మరియు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# 140 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ: మధుసూదన్ రావు

## సామాన్యులకు వరద దెబ్బ
## అసలే అరకొర ఆదాయం.. మళ్లీ ఇదో అవస్థ

డోర్నకల్ సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి : వరదలు బీభత్సం సృష్టించడంతో తెలంగాణ రాష్ట్రాన్ని అతలకుతలం చేసిన ఈ వర్షాల విపత్తు వలన పొలాలు రోడ్లు ఇండ్లు ప్రధాన వ్యవస్థ డోర్నకల్ నియోజకవర్గంలో ఈ గ్రామాల్లో వర్షాలతో ఇల్లు,పంట పొలాల్లో ఇసుకమెటలు వేయడం వల్ల పంటలు పండించుకోవడానికి మరియు వర్షాలతో శిధిలమైన ఇంట్లో ఉండడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు ములకలపల్లి గ్రామంలో 140 మంది బాధితులకు దుప్పట్లను అందజేసినామని తెలిపారు. ఎవరు కూడా అధైర్య పడకూడదని ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సంఘటనలు రావడం చాలా దురదృష్టకరమనివరదల్లో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను అందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ కలెక్టర్ తాళ్లూరి సుమ. నంజ్యాల మధుసూదన్ రావు, సామినేని సతీష్ తుల్లూరి



లాలయ్య, తోడేటి వెంకటేశ్వర్లు చిన్న బోయిన ఆంజనేయులు, సామినేని చిన్న బాబురావు, సిరికొండ బాబురావు, కందుల మల్లికార్జున్, సిరికొండ రామచంద్రయ్య, రేపాకుల కృష్ణ, చాగర్లముడి శ్రీనివాస్, నల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ‘దావత్’ రెస్టారెంట్ ను ప్రారంభించిన ‘మై విలేజ్ షో’ టీం





## - క్రికెట్ ఆడి సందడి చేసిన గంగవ్వ
## - భారీగా తరలివచ్చిన అభిమానులు

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) : వరంగల్ నగరం బొల్లికుంట క్రాస్ రోడ్, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన దావత్ రెస్టారెంట్, డ్రైవ్ ఇన్ హోటల్ ను గురువారం ‘మై విలేజ్ షో’ ఫేమ్ గంగవ్వ మరియు గీల అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం హోటల్ లోని వివిధ రకాల స్టాల్స్ లను ప్రారంభించి అక్కడి ఆహార పదార్థాలను రుచి చూసి చాలా రుచిగా ఉన్నాయంటూ కితాబిచ్చారు. అనంతరం గంగవ్వ మరియు అనిల్ లు గేమ్ జోన్ లో పిల్లలతో క్రికెట్ ఆడి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు పెద్దపల్లి బిక్షపతి, వొగిలిశెట్టి యుగేందర్ లు మాట్లాడుతూ వరంగల్ నగర మాంసాహార ప్రియులకు రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించే ఉద్దేశంతో ఈ రెస్టారెంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండియన్, చైనీస్ స్టైల్ మండి,బిర్యానీ తరహా ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే ఆటవిడుపు కోసం గేమ్ జోన్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సరసమైన ధరలో అందరికీ అందుబాటులో ఈ రెస్టారెంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందికొండ మోహన్, శేర్ల అనిల్ కుమార్, ఏం క్యూ బేగ్, వొగిలిశెట్టి అనిల్ కుమార్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కుబడిగా విధులకు హాజరవుతున్న వైద్యాధికారి ఎవరు...?



ప్రజాజ్యోతి గురువారం 05 సెప్టెంబర్ 2024

మొక్కుబడిగా విధులకు హాజరు...ఎప్పుడు హాస్పిటల్ లో కనపడని వైద్యాధికారి....?

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 04(ప్రజాజ్యోతి) :మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్యాలయంలో విధులకు గైర్హాజరు అవుతూ యదావిధిగా రిజిస్టర్ లో రోజు హాజరవుతున్నట్లు చూపించి అప్పడప్పుడు వీఐపీ లేక జిల్లా అధికారులు,రిపోర్టర్ లు వచ్చినప్పుడు అప్పటికప్పుడు ప్రత్యక్షమవుతుంది ఓ వైద్యాధికారి.ఆవిడ ఓ జిల్లా వైద్యాధికారి గత 2-3 నెలలుగా ఆ వైద్యాధికారిని ఒక విషయంపై సంప్రదించుదామని హాస్పిటల్ చుట్టూ తిరిగిన ఏ రోజు కనిపించదు ఈ అధికారి.ఆ అధికారి గురించి అడిగినప్పుడు ఇప్పుడే బయటకు వెళ్ళింది, లంచ్ కి వెళ్ళింది అనే సమాధానమే తప్ప ఎప్పుడు కనిపించింది లేదు.అసలు ఈ అధికారి ఉద్యోగం చేస్తుందా...? లేదా మొక్కుబడిగా వచ్చి పోతుందా.... వీరిపై చర్యలు తీసుకోనే అధికారులు ఎవరు..? ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు....



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి) :మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్యాలయంలో పనిచేసే ఒక వైద్యాధికారి విధులకు హాజరు కాకుండా తనకోసం ఎవరైనా అడిగితే ఇప్పుడే బయటకు వెళ్ళారు అని తన క్రింది సిబ్బందితో చెప్పిస్తూ వెంటనే తనకు ఫోన్ చేసి పిలుపించుకుంటుంది. ఈ క్రమంలో ముందు శీర్షికలో ప్రచురించబడిన వార్తపై స్పందిస్తూ తనను ఎవ్వరూ ఏమీ చేయలేరని కొంతమంది తో చర్చించినట్లు రహస్య సమాచారం. ఆ అధికారి ఎవరు...? తదుపరి శీర్షికలో ఆధారాలతో మీ ముందుకు.....!

## ఇంట్లో నుంచి వెళ్లిన యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి): వరంగల్ నగరం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దాక్టర్స్ కాలనీకి చెందిన టి.వీరాచారి తన కుమారుడైన టి గణేష్(28) గత నెల ఆగస్టు 17వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడని మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ మల్లయ్య ఉత్తర్వుల మేరకు ఐడి పార్టీ మరియు టెక్ టీం సహకారంతో సెల్ ఫోన్ టవర్ లోకేషన్ ఆధారంగా గణేష్ చెన్నైలో ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో ఐడి పార్టీ కానిస్టేబుళ్లు గణేష్ ను చెన్నై నుండి తీసుకొని వచ్చి తన తండ్రి వీరాచారికి గురువారం ఇన్స్పెక్టర్ సమక్షంలో అప్పగించారు. కేసు పరిశోధనలో పనిచేసిన పోలీసు సిబ్బందిని సీఐ మల్లయ్య ఈ సందర్భంగా అభినందించారు.

# కరీమాబాద్ పోచమ్మ గుడిలో ఘనంగా తిరుగువారం పండుగ



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి) : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో గురువారం తిరుగువారం పండుగను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. నైవేద్యం అందించి డివిజన్ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వొగిలిశెట్టి అనిల్ కుమార్, బైరి పట్టాభి మరియు పోచమ్మ తల్లి ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గూడూరు సీఐ కే బాబురావు



గూడూరు సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి): గూడూరు మండల ప్రజలకు గూడూర్ సర్కిల్ పోలీస్ వారి విజ్ఞప్తి గత వారం రోజులు వర్షాలకు గోడలు నాని వుండటం వల్లన గోడలు కులే అవకాశం వుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎడ తెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా మన మహా బూబాబాద్ జిల్లాలో భారీ స్థాయిలో నష్టం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొద్దిపాటి జాగ్రత్తలు పాటించవలసి ఉంది దయచేసి ఎవరు కూడా అత్యవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదు వర్షాలు పూర్తిస్థాయిలో తగ్గేవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిది.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయవద్దు.కరెంట్ తీగలను, తడిగా ఉన్న పోల్స్ ను ముట్టుకునే ప్రయత్నం చేయవద్దు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించడం ప్రమాదకరం. అట్టి ఇండ్లలో నివసించేవారు పోలీసు వారికి సమాచారం ఇచ్చినట్లయితే పునరావాస చర్యలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.గర్భిణీ స్త్రీలు మరియు అత్యవసర వైద్య సహాయం పొందవలసిన వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి పోలీసు వారి సహకారం తీసుకోగలరు.వాహనదారులు తమ వాహనాలను వేగంగా నడపరాదు. అరిగిన టైర్లు ఉంటే అట్టి వాహనాలను ఉపయోగించ రాదు వాహనాలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులను దాటించే ప్రయత్నం చేయరాదు. దూరమైన సరే సురక్షిత మార్గాన్ని ఎంచుకోవాలి ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 100 డయల్ చేసి పోలీస్ వారి సహాయం పొందగలరు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించినడాక్టర్ రమణారెడ్డి



నెక్కొండ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి) :నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన షేక్ అజ్మత్ వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వట్టేవాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు వరద ప్రవాహంలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న డాక్టర్ రమణారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని చాలా మంచి వ్యక్తిని కోల్పోయామని వారి కుటుంబ సభ్యులలో ధైర్యాన్ని నింపారు. అనంతరం వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో సూరిపల్లి సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, మెడికల్ షాప్ లక్ష్మారెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్ రెడ్డి, మనుబోతు రమణారెడ్డి,గుర్రం వెంకట్రావు, యాకాంబర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ



భీమదేవరపల్లి , సెప్టెంబర్ 5 . ప్రజా జ్యోతి.: గన్మెన్ తల్లి దశదినకర్మ లో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి పాల్గొన్నారు. మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన ముష్కే లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం నాడు దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లచ్చమ్మ కుమారులైన రవి , రజనీకాంతులను ఓదార్చారు.అంతకుముందు గొల్ల కురుమ కులస్తులు నిర్మిస్తున్న మల్లన్న గుడిని సందర్శించగా వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి): ప రకాల పట్టణంలో ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఘనంగా ఉ పా ధ్యాయ దినోత్సవ కార్యక్ర మం వివిధ పాఠశాలలు శాంద, ప్రభుత్వ జూనియర్ కళాశాల ,చైతన్య మోడల్ , సి ఎస్ ఐ స్కూల్ ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్వహించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను గౌరవించడం బాధ్యత అన్నారు చిన్ననాటి నుండి ఉపాధ్యాయులు చెప్పే బాటలో నడవడం ద్వారా మనము ఉన్నత స్థాయికి వెళ్తామని,విద్యార్థి చిన్ననాటి నుండే స్కూల్లో గాని కాలేజీలో గాని ఉపాధ్యాయులు చెప్పే చదువు మరియు క్రమశిక్షణ తో విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ పాల్గొన్నారు.

# 'తూర్పు' లో వరదల నివారణకు శాశ్వత పరిష్కారం కోసం కృషి

### - మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు
### - బాధ పడొద్దు..అండగా ఉంటాం





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) : వరంగల్ నగరంలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన ఎన్ ఎన్ నగర్, డీకే నగర్, మైసయ్య నగర్ ప్రాంతాలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గురువారం సందర్శించారు. బాధితులకు నిత్యవసర వస్తువుల సరుకులతో కూడిన కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరదల కారణంగా ముంపుకు గురైన బాధితులకు తాత్కాలిక ఉపశమనం చేకూర్చే కార్యక్రమాలు కాకుండా వరదలు రాకుండా నిపుణులతో సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబాలు ఎవరూ బాధపడొద్దు మీకు ఎల్లప్పుడూ అండగా కొండా దంపతులు ఉంటారని భరోసా కల్పించడం జరిగింది.అలాగే లేబర్ కాలనీలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బాల్యమిత్రుడు అనారోగ్యంతో బాధపడుతుండగా వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. 19 డివిజన్ కాశీబుగ్గలోని శివాలయాన్ని సందర్శించి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ శివాలయానికి సంబంధించి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే కాశిబుగ్గ బతుకమ్మ బండ్ ఆక్రమనకు గురైన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బతుకమ్మ బండ్ స్థలాన్ని కబ్జాకు చేస్తే చేసిన వారు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి.





### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి.: నిర్మాణంలో ఉన్న కాళోజీ కళాక్షేత్రం పనులలో ఏవైనా అదనపు పనులు ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కళాక్షేత్రంలో నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి చేయడంపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి అంతా సిద్ధంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల పంపిణి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ డా. కడియం కావ్య..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి.: జల వనరులతో పాటు పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణి కార్యక్రమం వాల్ పోస్టర్ ను హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎంపీ నివాసంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో కూడిన విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని చేకూరుతుందని, విగ్రహాలను నిమజ్జనం చేస్తే నీరు కలుషితం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రపంచ పర్యావరణ సంస్థ క్రమం తప్పకుండా మట్టి విగ్రహాలను రూపొందిస్తూ ప్రజలకు పంపిణీ చేస్తుండడం అభినందనీయమన్నారు. ప్రజలు కూడా పర్యావరణ హితం




కోసం మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని హితవు పలికారు.

# సారూ.. మా భూమి పట్టా మా పేరు పై చేయించండి సారు..

-మొదటిపేజీ తరువాయి

తీసుకొని అప్పటి డిప్యూటీ తహసిల్దారుతో కుమ్మక్కై సర్టిఫికెట్లు సృష్టించి. 185/7/1 సర్వే నెంబర్ కు ఎకరం మీద 25 గుంటలను అప్పటి తహసీల్దార్ అజ్మీర కోమి, ధరణి ఆపరేటర్ సతీష్,భూ కబ్జాదారులైన ఎర్రం దూడయ్య తండ్రి మల్లయ్య వల్లందాస్ వెంకటేశ్వర్లు ఎర్రం రాజు మహమ్మద్ అప్సర్ పాష అనువార్లతో చేతులు కలిపి నాకు సంక్రమించిన వారసత్వ భూమిని అక్రమంగా ఎటువంటి రికార్డులు పరిశీలించకుండా ఆ సర్వే నెంబర్ పైన బ్యాంకులో లోన్ ఉందని తెలిసి కూడ ధరణి ఆపరేటర్ కూడ సహకారంతో , పై పేర్లు గల ఎర్రం దూడయ్య తండ్రి మల్లయ్య కు పట్టా చేసి నాకు అన్యాయం చేసిందని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశానని తెలిపారు. తదుపరి ఎర్రం దూడయ్య అనే వ్యక్తి అక్రమంగా పట్టా చేసుకొని ఇంకో ఇరువురికి పట్టా చేశాడని ఇంత అన్యాయం ఎక్కడైనా ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను భూములను కాపాడే రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి పట్టాదారుడు బ్రతికుండగానే చంపేసి సరైన ఆధారాలు లేకుండా వేరొకరికి అజ్మీర కోమి ఎలా పట్టా చేస్తారని ఆక్రోషం వ్యక్తం చేసాడు. నాకు వారసత్వంగా వచ్చిన భూమిని ఎర్రం మల్లయ్య నాకు అందించేలా చూడాలని నా భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపైన, అందుకు సహకరించిన వ్యక్తులపైన మాజీ తహసీల్దార్, నేను



చనిపోయినట్టు నిర్ధారణ చేసిన డిప్యూటీ తహసిల్దార్ పైన చట్ట రీత్య చర్యలు తీసుకొని నాకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ ను ఇప్పుడున్న తాసిల్దార్ వెంకటస్వామి ని వేడుకున్నారు.

**పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి వివరణ**

వడ్లకొండ గ్రామానికి చెందిన 185/7/1 సర్వే నెంబర్ గల ఒక ఎకరం 25 గంటల భూమి అన్యాక్రాంతమైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారని ప్రస్తుత ఎమ్మార్వో ని అడగగా కలెక్టర్ నుండి మాకు ఫిర్యాదు అందంగానే అట్టి సర్వే నెంబరు సంబంధించిన భూమి పైన ఎంక్వైరీ చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను ఆదేశించానని ఎంక్వైరీ పూర్తి కాగానే తప్పు చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## విద్యా వ్యవస్థ ఇంకా బలోపేతం కావాలి

**సిద్దిపేట జిల్లా:** విద్యావ్యవస్థ ఇంకా బలోపేతం కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్?రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీసీ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా ఈరోజు(గురువారం) జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో హరీష్?రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్?రావు మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురు పుజోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ గురువులు అందరికీ గురు పుజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని వివరించారు. ఎవరికి దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయునికి దొరుకుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులు ఎప్పుడు సిద్దిపేట గౌరవాన్ని కాపాడారని చెప్పారు. రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో సిద్దిపేటను రెండో స్థానంలో ఉపాధ్యాయులు నిలిపారని ప్రశంసించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా త్రిబుల్ ఐటీలో మొదటిస్థానంలో ఉందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ తెలంగాణలోని పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. 'మన ఊరు – మన బడి' పథకంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా ప్రారంభించామని తెలిపారు. 'మన ఊరు – మన బడి' పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే ఆపేసిందని ఆరోపణలు చేశారు.రాష్ట్రంలో 1700 ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు సంబంధించిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్?లో ఉన్నామని..వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉచిత కరెంటు లేదని.. స్కవెంజరు?లు లేరని చెప్పారు.? విద్యా వలంటీర్లు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని తీసివేతలు, ఏరివేతలు కోతలు పెడుతున్నారని ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా నిలయంగా సిద్దిపేటను మార్చుకున్నామని చెప్పారు. ?సిద్దిపేట ప్రజలు అన్ని చదువులు చదవాలని అన్ని కోర్సులు అందుబాటులోకి తెచ్చినట్లు హరీష్?రావు వెల్లడించారు.

# గురువును మించిన దైవం లేరు..

## ఎంపీ డా. కడియం కావ్య...

-మొదటిపేజీ తరువాయి

దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంబిబిస్ లో తనకు విద్య నేర్పిన గురువు డాక్టర్ శేఖర్ రెడ్డిని నక్కలగుట్టలోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నా గురువుకు సన్మానం చేయడం నాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. గురువును మించిన దైవం లేదన్నారు. ఒక వ్యక్తి ఎంత ఉన్నతికి ఎదిగిన అతని వెనుక ఒక గురువు నేర్పిన విద్య కారణమన్నారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. యువతను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను నిర్వర్తిస్తున్న గురువులను గురుపుజోత్సవం సందర్భంగా మనం ఉన్నత శిఖరాలను చేరుకోవడమే వారికీ మనం ఇచ్చే గొప్ప బహుమతి అని అని తెలిపారు.

## మున్సిపాలిటీ వద్దే వద్దు.., గ్రామ పంచాయితీలే ముద్దు...

**ఆత్మకూర్, సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి.**

ఆత్మకూరు మండల కేంద్రం మునిసిపాలిటీ చేయడం కోసం ఐదు గ్రామాలలో పెట్టిన గ్రామసభల్లో మున్సిపాలిటీ వద్దే వద్దు.. గ్రామపంచాయతీలే కావాలంటూ ఐదు గ్రామాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి అధికారులకు అందజేశారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు కామారం, గూడపాడు, తిరుమలగిరి, నీరుకుల్లా, పెంచికలపేట గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ కోసం పోయిన అధికారులకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి మున్సిపాలిటీ వద్దంటూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. మా గ్రామాలు గ్రామపంచాయతీలు గానే కొనసాగాలని కూడా పరిధి కూడా మాకు వద్దంటూ తీర్మానాలు చేసి అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. గూడప్పాడు గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బీరం రజనీర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, నీరుకుల్లా గ్రామం నుంచి మాజీ ఎంపీటీసీ మాను గాని శంకర్, బిజెపి మండల అధ్యక్షులు బలవంతుల రాజు, పెంచికల్ పేటలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, లలిత రమేష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు జెల్లపెల్లి సుధాకర్, కామారం గ్రామం నుండి మూల ప్రవీణ్ మూల ప్రసాద్, తో కూడిన గ్రామస్తులందరూ, తిరుమలగిరి గ్రామస్తులు అందరూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి ప్రత్యేక అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.

## కోళ్ల ఫారం ఉంటే మేము బ్రతకలేం...

**ఆత్మకూర్ , సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి.**

మేము బ్రతకాలంటే.. కోళ్ల ఫారం తొలగించండి సార్.. కోళ్ల ఫారం ఉండాలంటే మాకు విషం పెట్టి చంపండి సార్ అంటూ రైతులు, మహిళలు అధికారుల కాళ్లు మొక్కారు. గురువారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం సమీపంలో ఉన్న కోళ్లపారాన్ని జిల్లా పంచాయతీ అధికారి ఎల్ లక్ష్మీ రమాకాంత్ , జిల్లా పశువైద్యాధికారి వెంకట్ నారాయణ, పరకాల ఆర్డిఓ నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండలం పశువైద్యాధికారి డాక్టర్ ధర్మనాయక్, తో కూడిన బృందం కోళ్ల ఫారం ను పరిశీలించారు. అక్కడికి వచ్చిన రైతులు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అధికారులకు వద్ద గోడు వెల్లబోసుకున్నారు. ఈ దుర్వాసన దుర్గంధంతో నిత్యం చస్తున్నాం సార్ వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నాం. దేవాలయానికి వస్తే దేవుని కూడా మొక్కుకోకుండా వెళ్ళిపోతున్నాం. గీత కార్మికులు కల్లు అమ్ముకోకుండా ఈగలను చూసి దుర్వాసనకు ఎవరు రావడం లేదంటూ అధికారులకు గోడు వెళ్ళబోసుకొని వాళ్ల కాళ్లు మొక్కారు. మీరే మాకు న్యాయం చేయాలి సార్.. లేనిపక్షంలో మాకు విషమిచ్చైన మీరే చంపండి సార్ అంటూ రైతులు మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. మాకు బ్రతికే అవకాశాన్ని.. మీరే కల్పించాలి అంటూ అధికారులను ప్రాధేయపడ్డారు. వ్యవసాయ పనులు చేసుకో లేకుండా పోతున్నాం మాకు బతుకు తెరువు లేకుండా పోతుంది. మీరు వెంటనే కోళ్ల ఫారం తొలగించకుంటే రైతులను గ్రామస్తులు అందరము కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్నారు. పంచాయితీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, నీరుకుల, పెంచికలపేట, కేశవపురం మూడు గ్రామాల రైతులు, భక్తులు, గౌడ కులస్తులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.